ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శనివారం । 30 । మే । 2026

ఎన్నికల బరి నుంచి మేము తప్పుకుంటాం..

బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ సంచలన సవాల్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30: రైతు డిస్కంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న వేళ బీఆర్ఎస్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలెంజ్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెట్టినా, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేసినా వచ్చే ఎన్నికల్లో మేం పోటీ చేయబోమని, ఒకవేళ మోటార్లకు మీటర్లు పెట్టకపోయినా, ఉచిత విద్యుత్ కొనసాగించినా ఎన్నికల్లో పోటీ నుంచి బీఆర్ఎస్ తప్పుకుంటుందా? అని సవాల్ చేశారు. ఇవాళ మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన సీఎం.. రాజకీయ లబ్ధి కోసం కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని హాట్ కామెంట్స్ చేశారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిచెందుకే రైతు డిస్కం అని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని రైతు డిస్కంకు కనెక్ట్ చేస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా ఎక్కడాలేని విధంగా రైతు డిస్కంను ఏర్పాటు చేశామని రైతు డిస్కం ఏర్పాటుతో జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. ప్రభుత్వానికి అవసరాన్ని బట్టి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటు కలుగు తుందన్నారు. రైతు డిస్కంపైన ఈఆర్‌సి పబ్లిక్ హియరింగ్ నిర్వహిస్తోందని అప్పుడే డిస్కంలో ఉద్యోగులు లేరని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతు డిస్కం వద్దన్న వారు దాని గురించి ఎందుకు విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్.. తెలంగాణ భవన్ వద్ద టెన్షన్! 2

హైదరాబాద్ నుంచి 36 మందితో బయల్దేరిన బస్సు.. సరిగ్గా అక్కడికి రాగానే.. 2

మరో ఆపరేషన్ సిందూర్‌కు సైన్యం సిద్ధం.. ఆర్మీ చీఫ్ కీలక వ్యాఖ్యలు 2

బీర్లు, బ్రీజర్లు, విస్కీ.. నాన్నకు ప్రేమతో ఏ బ్రాండ్ వదలని కొడుకు.. నెట్టింట వైరల్ 3

- గోల్నాక గోవింద్ నగర్‌ల బొందల గడ్డ కబ్జా
- ఇప్పటికే సగం స్వాహా.... మిగిలింది మింగేసేందుకు 'స్కెచ్'
- నకిలీ కాగితాలతో ప్లాట్ల దందా... తక్కువకొస్తుందని కొని మోసపోతున్న వైనం
- వెనుకుండి చక్రం తిప్పుతున్న బీఆర్ఎస్, బీజేపీ నాయకులు
- ఇంటి నంబర్లిచ్చి పైసలు నొక్కుతున్న మున్సిపల్ సార్లు
- అడ్డు పడ్డ మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్
- కలెక్టర్‌కు ఫిర్యాదు.. పనులు తాత్కాలికంగా బంద్

గోవింద్ నగర్ శ్మశాన వాటిక జాగాలో అడ్డుకున్న అక్రమ నిర్మాణం

సచ్చినోళ్ల జాగనూ వదల్తలేరు...!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, మే 30: భూముల రేట్లు ఆకాశాన్ని అంటుతున్న కబ్జా దారుల కన్ను కడకు బొందలగడ్డపై పడింది. సచ్చి నోళ్లను పండుకోబెట్టే జాగను కూడా వదలకుండా మింగేసేందుకు కొందరు లీడర్లు, అధికారులు చేతులు కలిపిన్రు. గోల్నాక డివిజన్ పరిధిలోని గోవింద్ నగర్ శ్మశాన వాటికలో సాగుతున్న ఈ భూ భాగోతం స్థానికంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఇప్పటికే సగం శ్మశానాన్ని నమిలేసిన భూబకాసు రులు.. మిగిలిన సగం కూడా గుంజుకునేందుకు పక్కా ప్లాన్ వేశారు.

నకిలీ కాగితాలు.. నమ్మించే ముచ్చట్లు!

ఇదంతా గతంలో ఓ సామాజిక వర్గానికి చెందిన జాగ అని తెలిసింది.. కబ్జాదారులు పక్కా స్కెచ్‌తో రంగంలోకి దిగారు. లేని ల్యాండ్ మార్కులతో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారు. శ్మశాన వాటిక జాగను ముక్కలు ముక్కలు చేసి ప్లాట్లుగా మార్చేశారు. "గోల్నాక సెంటర్ల ఇంత తక్కువ ధరకు ప్లాట్ వస్తుందా?" అని ఆశపడ్డ అమాయక కొనుగోలు దారులను నమ్మించి, ఆ నకిలీ కాగితాలను అంటగడుతూ లక్షలు గుంజుతున్నారు. తీరా కొన్నాక అది శ్మశాన వాటిక అని తెలిసి కొనుగోలుదారులు లబోదిబోమంటున్నారు.

లీడర్ల 'చక్రం'.. సార్ల 'సహకారం'

ఈ దందా వెనక పొలిటికల్ లీడర్లు పెద్ద పెద్ద చక్రాలే తిప్పు తున్నారు. స్థానికంగా ఓ బీజేపీ లీడర్‌తో పాటు మరో ఇద్దరు బీఆర్ఎస్ నాయకులు ముగ్గురు కలిసి ఈ ల్యాండ్ సెటిల్‌మెంట్‌లో భాగస్వాముల య్యారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. లీడర్ల పైరవీలకు తోడు.. అధికారుల 'చేతివాటం' తోడైంది. శ్మశాన వాటిక జాగ అని తెలిసి కూడా, కబ్జాదారులకు సహకరిస్తూ అక్కడ వెలుస్తున్న అక్రమ నిర్మాణాలకు ఇంటి నంబర్లు కేటాయించారు. పైసల కక్కుర్తితో సర్కారు భూమిని ప్రైవేటు వ్యక్తుల కోసం వెనకాడటం లేదు.

అడ్డుకున్న మాజీ కార్పొరేటర్.. కలెక్టర్‌కు కంప్లైంట్

శ్మశాన వాటిక కబ్జాకు జరుగుతున్న విషయం తెలుసుకున్న గోల్నాక మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తన అనుచరులతో కలిసి రంగంలోకి దిగారు. శ్మశాన వాటిక వద్ద జరుగుతున్న అక్రమ నిర్మాణాలను, గోడలను ఆమె స్వయంగా అడ్డుకున్నారు. "సచ్చినోళ్ల జాగను కబ్జా పెడితే చూస్తూ ఊరుకోం" అంటూ హెచ్చరిక. ఈ భూ కుంభకోణంపై జిల్లా కలెక్టర్‌తో పాటు, మున్సిపల్ అధికారులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. దీంతో అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. తూతూమంత్రంగా సాగకుండా కబ్జాదారులపై, వారికి సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

దూసరి లావణ్యశ్రీనివాస్ గౌడ్, గోల్నాక మాజీ కార్పొరేటర్..

పటేల్ నగర్‌లో రూ.5 లక్షలతో డ్రైనేజీ పనులు..

★ ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, మే 30: అంబర్‌పేట్ డివిజన్ పటేల్ నగర్‌లోని గాంధీ స్కూల్ గల్లీలో సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో నూతన డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ...మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం స్థానిక బస్తీ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మంచినీటి కొరత, వీధి దీపాల ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి, వీధి దీపాల సమస్యలను త్వరగా పరిష్కరించాలని. అదేవిధంగా అంబర్‌పేట్ డివిజన్‌లో ఎక్కడా కూడా డ్రైనేజీ సమస్యలు లేకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి, మున్సిపల్ అధికారులు డీజీఎం కృష్ణ, డీఐ ప్రవీణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, రమేష్, సిబ్బంది రాజేష్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

బాల్క సుమన్ అరెస్ట్ పిరికిపంద చర్య..

- బీఆర్ఎస్ నేత మల్లికార్జున్ యాదవ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, మే 30: సింగరేణి బొగ్గు కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న మాజీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాల్క సుమన్ అరెస్ట్ అనైతికం అని బీఆర్ఎస్ ఉద్యమ నేత మల్లికార్జున్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను, డిక్లరేషన్లను, హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్న మల్లికార్జున్ యాదవ్.... ప్రజల్లో వ్యతిరేకతను తట్టుకోలేక, ప్రజల దృష్టిని మళ్లించేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటువంటి చిల్లర డైవర్షన్ రాజకీయాలకు తెరతీశారని ఆయన ఆరోపించారు.

ఈసారి గంటన్నరలోనే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు పూర్తి..

సీఎం ఆదేశాలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30: రాష్ట్రంలో ఎండలు మండిపోతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఈసారి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉదయం పూటనే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వ హించ తలపెట్టిన రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ఉదయం 8.30 గంటలకే ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఉదయం 8.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఉత్సవాల్లో జాతీయ పతాకావిష్కరణతో పాటు అన్ని రకాల అధికారిక అవతరణ కార్యక్రమాలను కేవలం గంటన్నర వ్యవధిలోనే (ఉదయం 10 గంటల కల్లా) పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎండలు ముదరక ముందే వేడుకలను ముగించడం ద్వారా ఎవరికీ ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్న నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్స్ వేడుకలకు హాజరయ్యే అతిథులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

పట్టణ పేదలకు పెద్దన్నరేవంత్ రెడ్డి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30: పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా మంజూరు

చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడమే గాక ఏడాది తిరిగేలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. శనివారం బంజారాహిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట ఇళ్లు 30-40 కిలోమీటర్ల అవతల ఉండేలా చేయబోమని , ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్ గా తీసుకొని ఏ నియోజకవర్గ ప్రజలకు ఆ నియోజకవర్గంలోనే ఇళ్లు నిర్మిస్తామని ఇది పేదలకు పెద్దన్న, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా అందిస్తామని అన్నారు.

ఎన్నికలకు ముందేమో డిక్లరేషన్ల వరద..

ఇప్పుడు నోరు తెరిస్తే బురద : కేటీఆర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30: ఇందిరా పార్క్ వద్ద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి కాంట్రాక్టర్లను చేస్తా అన్నడు రేవంత్ రెడ్డి. చేవెళ్లలో ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌లో 18 శాతం ఎస్సీలకు, 12 శాతం ఎస్టీలకు.. మొత్తం 30 శాతం ప్రభుత్వం కాంట్రాక్టుల్లో మీకే ఇస్తా అని చెప్పి గద్దెనెక్కిండు. కామారెడ్డిలో ప్రభుత్వ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం వాటా అని చెప్పిండు. అంటే మొత్తం 72 శాతం వాటా.. ఈ రెండున్నరేళ్లలో రూపాయి టెండరు పిలిస్తే 72 పైసలు మొత్తం ఎస్సీ, ఎస్టీ, బీసీలకే రావాలి. రేవంత్ రెడ్డి వచ్చాక 4 లక్షల కోట్టు అప్పు చేసిండు.. 4 లక్షల కోట్ల అప్పులో మొత్తం నాలుగు రూపాలన్నా బీసీ,ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు ఇచ్చినవా.. చెప్పే దమ్ముందా..? శ్వేత పత్రం ఇచ్చి దమ్ముందా..? అని ప్రశ్నించారు.

సన్న బియ్యం పేరుతో పేదలను మోసం చేస్తున్నారా?..

- ప్రభుత్వంపై కిషన్‌రెడ్డి తీవ్ర విమర్శలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30: మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ రోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా దళారులు ప్రభుత్వం రైస్ మిల్లర్ల చేతిలో రైతులు విల విల లాడుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం చేతకాని తనం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మంత్రులు ఏసీ రూముల్లో గడిపారని.. తమ ఎంపీలు, ఎమ్మెల్యేలు రైతుల దగ్గరికి వెళ్ళే వరకు మేలుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానం గతంలో ఎలా ఉండేదో ఇప్పుడు అలానే ఉందని విమర్శించారు. రైతుల దగ్గర నుంచి కేంద్రం నేరుగా కొనదు.. మీ దద్దమ్మ తనం కేంద్రం మీద మోపుతున్నారని మండిపడ్డారు. దొడ్డు బియ్యం పండించే రైతుల పరిస్థితి ఏంది? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రైతులతో ఆడుకుంటున్నాయని.. ఈ ప్రభుత్వానికి కాంట్రాక్టులు, కమీషన్లు, భూ దందాల మీద ఉన్న దృష్టి రైతుల మీద లేదని విమర్శించారు. ఆ మంత్రి ఎంత ఈ మంత్రి ఎంత కమీషన్ తీసుకున్నారు.. నేనెంత తీసుకోవాలని చర్చిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.

అంబర్‌పేటలో రేపు తెలంగాణ ఉద్యమకారుల సమావేశం

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, మే 30: తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ అంబర్ పేట నియోజకవర్గం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం రేపు ఆదివారం అంబర్ పేట లో నిర్వహిస్తున్నట్లు టీజేఏసీ అంబర్ పేట నియోజకవర్గం కన్వీనర్ జి.రూబీ స్టీవెన్ సన్ తెలిపారు. ఈరోజు ఆయన అంబర్ పేట లో విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు అంబర్ పేట డివిజన్ లోని న్యూ పటేల్ నగర్ కమ్యూనిటీ హాల్లో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు సమావేశంలో తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్న ఉద్యమకారులకు ప్రభుత్వపరంగా లభించాల్సిన పథకాలపై చర్చిస్తారని ఆయన పేర్కొన్నారు. అంబర్పేట్ నియోజకవర్గ పరిధిలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరూ పార్టీల కతీతంగా సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మల్లికార్జున నగర్ నాలా పనులకు రూ.62 లక్షలు

జేసీకి కృతజ్ఞతలు తెలిపిన మాజీ కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, మే 30: బాగ్ అంబర్‌పేట్ డివిజన్‌ని ఉస్మానియా యూనివర్సిటీ మోహిని చెరువును ఆనుకుని ఉన్న మల్లికార్జున్ నగర్‌లో వర్షపు నీటి నాలా పనుల కోసం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ మంగతాయారు రూ. 62 లక్షలు అందించారు. ఈ నిధుల కోసం స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి.వెంకట్ రెడ్డి గారి, మాజీ కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి తదితరులు మల్లికార్జున్ నగర్ కాలనీ వాసులు జోనల్ కమిషనర్ను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుపై
జూన్ 4న అఖిలపక్ష సమావేశం

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలకు, క్షేత్రస్థాయిలో పోరాడిన ఉద్యమకారులకు సముచిత గౌరవం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేగంగా వేస్తోంది. ఇందులో భాగంగా ప్రభుత్వం కే.కేశవరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఈరోజు రాష్ట్ర సచివాలయంలో మొదటిసారిగా సమావేశమైంది. కేకే అధ్యక్షతన కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ఎం.కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి, సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని ఈ సందర్భంగా కమిటీ నిర్ణయించింది.

చెరువు మధ్యలో కట్ట నిర్మించి.. రూ.5,500 కోట్ల భూకబ్జా
కుట్రను భగ్నం చేసిన హైడ్రా

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30: హైదరాబాద్ శివారు ప్రాంతంలో భారీ భూకబ్జా యత్నాన్ని హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) అధికారులు భగ్నం చేశారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలోని పుప్పాలగూడ, నార్సింగి సమీపంలో ఉన్న ముష్కిన్ చెరువును ఆక్రమించుకునేందుకు కొందరు చేసిన ప్రయత్నాలను అడ్డుకున్నారు. సుమారు రూ.5,500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడారు.వివరాల్లోకి వెళితే, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ముష్కిన్ చెరువుపై కన్నేశారు. పేదలతో గుడిసెలు వేయించి, భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారు. గ్రామ రికార్డుల ప్రకారం 59.11 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ చెరువు మధ్యలో ఏకంగా మట్టితో కట్ట నిర్మించి, 34 ఎకరాలకు పైగా భూమిని కబ్జా చేసేందుకు ప్లాన్ చేశారు.ఈ విషయంపై దృష్టి సారించిన హైడ్రా అధికారులు, ఆక్రమణదారులకు రెండు నెలల క్రితమే నోటీసులు జారీ చేశారు. అయినా వారు ఖాళీ చేయకపోవడంతో శనివారం చెరువు మధ్యలో నిర్మించిన అక్రమ కట్టను, గుడిసెలను పూర్తిగా తొలగించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చెరువు సరిహద్దుల వెంబడి ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులను ప్రారంభించారు. నగరంలోని చెరువులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగంగానే ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్..

తెలంగాణ భవన్ వద్ద టెన్షన్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్ అయ్యారు. తెలంగాణ భవన్‌లో పోలీసులు మాజీ ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకున్నారు. ఏసీపీ ప్రవీణ్ పోలీసు బృందంతో కలిసి భవన్ లోనికి వెళ్లి అరెస్ట్ చేశారు. అనంతరం నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అనంతరం బాల్క సుమాన్ మీడియాతో మాట్లాడారు. "ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మూడు సంవత్సరాల పాలనలో వారు ఇచ్చిన హామీలపై గట్టిగా మాట్లాడిన వారిపై కేసులు పెడుతున్నారు. 2009 నుంచి 2014 వరకు నన్ను టార్గెట్ చేసి జైళ్లలో ఉంచారు. గతంలో 226 కేసు లు పెట్టారు. ఆ రికార్డు బద్దలు కొట్టాలని ఈ ప్రభుత్వం చూస్తుంది. మొన్న క్యాతన్‌పల్లిలో కూడా నన్ను అరెస్ట్ చేసి జైళ్లలో ఉంచారు. వాళ్ళ కడుపు మంట చల్లారలేదు ఏమో మళ్ళీ నా మీద కేసులు పెట్టారు. ఈ అరెస్టులు కేసులు అన్ని మా లీగల్ టీమ్ చూసుకుంటుంది. నేను పారిపోయాను అని కొన్ని ఛానెల్స్ వేస్తున్నాయి. నేను ఎక్కడికి పారిపోలేదు. తెలంగాణ భవన్ లోనే ఉన్నాను. అంతిమంగా న్యాయం ధర్మం గెలుస్తుంది." అని పేర్కొన్నారు.

ఇక, ఈ నెల 26వ తారీఖున తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమాన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై 27వ తేదీ ఉదయం సుమన్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. 27వ తేదీ నుంచి మూడు రోజులుగా తెలంగాణ భవన్‌లోనే బాల్క సుమన్ ఉంటున్నారు. తెలంగాణ భవన్ బయట మూడు రోజులుగా టాస్క్ ఫోర్స్ పోలీసులు కాపుకాస్తున్నారు. ఈరోజు సుమన్ అరెస్ట్ చేసేందుకు ఏసీపీ, పోలీసులు తెలంగాణ భవన్‌కు వచ్చారు. ఇంతలో సుమన్ అరెస్ట్ అయ్యారనే వదంతులు వ్యాప్తించాయి. తాను అరెస్ట్ కాలేదని.. ఇక్కడే ఉన్నానని సుమన్ తెలిపారు. అరెస్టు చేస్తే న్యాయపరంగా ఎదుర్కొంటానని చెప్పారు. ఇంతలో తెలంగాణ భవన్‌కు సుమన్ తరఫు అడ్వకేట్ చేరుకున్నారు. "ముందస్తు బెయిల్ మూవ్ చేశాం.. అది తెలిసే పోలీసులు కావాలని హంగామా చేస్తున్నారు.

పబ్లిక్ ప్రాపర్టీ డ్యామేజ్ చేస్తే.. పెట్టాల్సిన కేసులు పెట్టారు. డ్యామేజ్ చేద్దాం అని మాత్రమే అన్నారు సుమన్. ఆ కేసులు వర్తించవు. లీగల్‌గా ప్రొసీడ్ అవుతాం. విచారణకి సహకరిస్తాం అని చెప్పాం." అని సుమన్ అడ్వకేట్ తెలిపారు. అడ్వకేట్ భవన్‌లోకి వెళ్లిన కొద్ది సమయానికే పోలీసులు సుమన్‌ను అరెస్ట్ చేశారు.

కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్

జూన్ 3న ప్రమాణస్వీకారం

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 30: కర్ణాటక తదుపరి సీఎంగా డీకే శివకుమార్ పేరు ఖరారైంది. జూన్ 3న లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ శనివారం తెలిపారు. సీఎల్‌పీ జరగకముందే ఈ ముందే ఈ కీలక ప్రకటన రావడం గమనార్హం.

కాగా, డీకే శివకుమార్ ఈ రోజు ఉదయం లోక్‌భవన్‌లో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్‌తో భేటీ అయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపైనే వీరిద్దరి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఎందుకంటే, గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ ఆదివారం ధర్మస్థలలో జరిగే ఉపరాష్ట్రపతి పర్యటనకు హాజరుకావాల్సి ఉంది. ఇందుకోసం ఆయన ఈ రోజే బెంగళూరు వెళ్తున్నారు. గవర్నర్ అందుబాటులో ఉండరనే ఉద్దేశంతోనే, సీఎల్పీ సమావేశానికి ముందే డీకే ఆయనతో భేటీ అయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

రాష్ట్రంలో కొత్త మార్గంలో హైస్పీడ్ రైలు కారిడార్

- 236 కి.మీ నుంచి 123 కి.మీలకు తగ్గిన ప్రాజెక్టు దూరం

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30: హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు కారిడార్‌కి సంబంధించి ఎలైన్‌మెంట్‌లో కీలక మార్పులు జరుగుతున్నాయి. తెలంగాణలో మొదటగా ఈ కారిడార్‌ను శంషాబాద్‌లో ప్రారంభించి బాట సింగారం, నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం మీదుగా ప్రతిపాదించారు. కానీ ఇప్పుడు సర్వేలో ఎలైన్‌మెంట్ మారింది. ఇప్పుడు దీన్ని శంషాబాద్ నుంచి భారత్ సిటీ, డ్రైపోర్ట్, హాలియా, వాడపల్లి మీదుగా ప్రతిపాదించారు. ప్రస్తుతం దీనికి సంబంధించి సర్వే ప్రక్రియ కొనసాగుతోంది. హైదరాబాద్ - చెన్నై హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టు తెలంగాణలో మొదలై ఏపీ మీదుగా తమిళనాడులో ముగిసేలా రూపకల్పన చేశారు. మొదట ప్రతిపాదించిన మేరకు తెలంగాణలో ఈ ప్రాజెక్టు దూరం 236 కి.మీ ఉండగా ఇందుకు 790 హెక్టార్ల భూమి అవసరమవుతుందని గుర్తించారు. ఈ కొత్త ఎలైన్ మెంట్ ప్రకారం ఈ దూరం 123 కి.మీ మేర ఉంటుంది. ఇదే విషయాన్ని నేషనల్ హైస్పీడ్ రైల్ కారిడార్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి ఇటీవల తెలిపింది.

మోదీ 'విశ్వగురు' అంటుంటారు కానీ ఒక్క పరీక్షను సరిగ్గా నిర్వహించడం లేదు: రాహుల్ గాంధీ

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 30: దేశవ్యాప్తంగా పలు కేంద్రాల్లో ఇవాళ కామన్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ టెస్ట్ (సీయూఈటీ యూజీ) 2026 పరీక్షలో సాంకేతిక లోపం తలెత్తింది. దీనివల్ల రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ సమస్యను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ధృవీకరించింది. ఇంతకుముందు నీట్ (యూజీ) పరీక్ష లీకైంది. ఈ నేపథ్యంలో లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. దేశాన్ని విశ్వగురువుగా మారుస్తున్నామని ప్రధాని చెబుతుంటారని, కానీ కనీసం ఒక్క పరీక్షను కూడా సజావుగా నిర్వహించడం లేదని విమర్శించారు.ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో జరిగిన ఇతర పరీక్షల వైఫల్యాలను ప్రస్తావిస్తూ, "నీట్, సీబీఎస్ఈ, ఎస్సెస్సీ, ఈరోజు సీయూఈటీ. నాలుగు పరీక్షలు. కోటి మంది విద్యార్థులు. కానీ ఒక్కదాన్నీ నిజాయితీగా నిర్వహించలేకపోయారు" అని ఆయన ఆరోపించారు. భారత్‌ను 'విశ్వగురువు'గా మారుస్తున్నామని చెబుతూనే, మరోవైపు ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేస్తోందని రాహుల్ మండిపడ్డారు. దేశంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న జాతీయస్థాయి పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలు, పారదర్శకత లోపంపై ఈ ఘటన మరోసారి ఆందోళనలను రేకెత్తించింది.

మరో ఆపరేషన్ సిందూర్‌కు సైన్యం సిద్ధం.. ఆర్మీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 30: భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ 2.0 కోసం త్రివిధ దళాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. సరిహద్దుల్లో ప్రస్తుత ప్రశాంతత కేవలం తాత్కాలికమేనని తెలిపారు. శత్రు దేశాల కదలికలపై నిరంతరం నిఘా ఉంచామని స్పష్టం చేశారు.ఆధునిక యుద్ధ తంత్రంలో భాగంగా త్రివిధ దళాల మధ్య సమన్వయం పెంచుతున్నట్లు ద్వివేది తెలిపారు. యుద్ధరంగంలో ప్రతి కదలిక స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. అందుకే సైనికులతో పాటు పౌరుల రక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. 24 గంటలూ రక్షణ దళాలు అప్రమత్తంగా ఉంటున్నాయని వివరించారు.సమాచార యుద్ధంలో విజయం సాధించాలంటే దేశ ప్రజల మద్దతు ఎంతో అవసరమని జనరల్ ద్వివేది పేర్కొన్నారు. అధికారిక సమాచారాన్ని మాత్రమే ప్రజలు విశ్వసించాలని పిలుపునిచ్చారు. దేశమంతా ఒకే తాటిపైకి వచ్చినప్పుడే శత్రువుపై విజయం సాధ్యమవుతుందని వివరించారు.

జస్థాన్‌లో ఇసుక తుపాన్ బీభత్సం

పట్టపగలే చిమ్మచీకట్లు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 30: రాజస్థాన్‌లో ఇసుక తుపాను బీభత్సం సృష్టించింది. చురు, బికనేర్ ప్రాంతాలను ఇసుక తుపాను అతలాకుతలం చేసింది. సునామీ తరహాలో భారీ ఈదురు గాలులతో నివాస ప్రాంతాలను ఇసుక ముంచెత్తింది. ఇసుక తుపానుకు వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తుపాను ధాటికి పట్టపగలే చిమ్మచీకట్లు కమ్ముకున్నాయి. ఇసుక తుపాను అనంతరం కొన్నిచోట్ల భారీ వర్షం కురిసింది. రాజస్థాన్‌లోని చురు, బికనేర్ ప్రాంతాల్లో వాతావరణం అకస్మాత్తుగా మారిపోయింది. ఆకాశాన్ని భారీ ధూళి మేఘాలు కమ్మేయడంతో పట్టపగలే రాత్రిని తలపించింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో భయంకరమైన ఇసుక తుఫాను విరుచుకుపడింది. సుడిగాలిలా చెలరేగిన భారీ ధూళి మేఘాలు ఆకాశాన్ని పూర్తిగా కప్పేశాయి. విపరీతమైన వేగంతో గాలులు వీయడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్లపై కొద్ది మీటర్ల దూరం కూడా కనిపించని పరిస్థితి నెలకొనడంతో వాహనాలు హెడ్‌లైట్ల సాయంతో మెల్లగా కదిలాయి.

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 30: భారత పర్యటనలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె టిఫనీ ఇయాల చారిత్రాత్మక తాజ్ మహల్‌ను సందర్శించారు. భర్త మైఖేల్ బౌలోస్‌తో కలిసి, సుమారు గంటసేపు ఆ కట్టడాన్ని సందర్శించారని అధికారులు తెలిపారు. ఆ సమయంలో ఆ కట్టడాన్ని ఆసక్తికరంగా వీక్షిస్తూ ప్రాంగణంలోని వివిధ ప్రదేశాల్లో ఫొటోలు దిగారు. అంతేకాకుండా, తాజ్‌మహల్ కట్టడం, దాని చరిత్ర, వాస్తుశిల్పంపై ఎంతో ఆసక్తి చూపారని, నిర్మాణం గురించి అనేక ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారని టూరిస్ట్ గైడ్ రమేశ్ దివాన్ తెలిపారు.ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రఖ్యాత స్వామి నారాయణ్ అక్షరధామ్ ఆలయాన్ని టిఫనీ సందర్శించారు. ఆలయంలోని శిల్పకళను ఆసక్తిగా తిలకించారు. అలాగే, ఆలయం ఆవరణలోని 108 అడుగుల నీలకంఠ్ వర్ణీ విగ్రహాన్ని సందర్శించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ పర్యటన గురించి ఎక్స్‌లో వేదికగా పోస్ట్ చేశారు. అందులో అక్షరధామ్ ఆలయ సందర్శనలో తన అనుభవాలు అద్భుతమని అభివర్ణించారు. "సంస్కృతి, వారసత్వాన్ని అన్వేషించిన ఒక అందమైన రోజు" అని టిఫనీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మరోవైపు, టిఫనీ పర్యటన వేళ భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ కూడా స్పందించారు. భారత్ పర్యటనకు వచ్చిన టిఫనీ, ఆమె భర్తకు స్వాగతమంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.



భారత పర్యటనలో ట్రంప్ కూతురు..
తాజ్‌మహల్‌ను సందర్శించిన టిఫనీ

హైదరాబాద్ నుంచి 36 మందితో బయల్దేరిన బస్సు.. సరిగ్గా అక్కడికి రాగానే..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, మే 30: హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై శనివారం పెను ప్రమాదం తృటిలో తప్పింది. నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామం సమీపంలో ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేట్ స్లీపర్ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. హైదరాబాద్ నుంచి కాకినాడకు 36 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఈ బస్సు ఇంజిన్ భాగంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు ప్రారంభమైనట్లు సమాచారం. బస్సు నుంచి పొగలు రావడాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే అప్రమత్తమై వాహనాన్ని రోడ్డుపక్కన నిలిపివేశాడు.అనంతరం డ్రైవర్, సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి బస్సులో ఉన్న ప్రయాణికులందరినీ క్షేమంగా బయటకు దించారు. కొద్ది నిమిషాల్లోనే మంటలు వేగంగా వ్యాపించి బస్సు మొత్తం అగ్నికి ఆహుతైంది. దీంతో వాహనం పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.ఈ ఘటన కారణంగా జాతీయ రహదారిపై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అయితే బస్సులో ఉన్న 36 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో పెను విషాదం తప్పింది. ఘటనకు గల ఖచ్చితమైన కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు. డ్రైవర్ అప్రమత్తత, సిబ్బంది సమయస్ఫూర్తి వల్లే పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై బండారు దత్తాత్రేయ ఆందోళన

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 30: మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గోదావరిఖనిలో పర్యటించిన సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిన ఉదంతంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే ఒక స్పష్టమైన నివేదికను ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. దాదాపు లక్ష కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం రైతులకు గానీ, ప్రజలకు గానీ ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని దత్తాత్రేయ విమర్శించారు. ఇంత పెద్ద ప్రాజెక్టు నిరుపయోగంగా మారినప్పటికీ, దానికి అవసరమైన అత్యవసర మరమ్మతులు చేపట్టడంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి సరైన చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆయన ఆరోపించారు.



ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకపోవడం వల్ల జరుగుతున్న నష్టాన్ని దత్తాత్రేయ వివరించారు. కాళేశ్వరం నీటిపై ఆధారపడిన ఉత్తర తెలంగాణ జిల్లాల రైతులు ప్రస్తుతం సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మూడు ప్రధాన బ్యారేజీల్లో ప్రస్తుతం బొట్టు నీరు కూడా లేకపోవడం అత్యంత ఆందోళనకరమైన విషయమని పేర్కొన్నారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

పెళ్లిలో వినూత్న 'రిటర్న్ గిఫ్ట్'.. ఊరందరికీ రూ.33.6 కోట్ల బీమా కానుక

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 30:
వివాహ వేడుక అనగానే బ్యాండ్‌బాజాలు, ఆర్భాటాలు, విందు వినోదాలు మాత్రమే గుర్తుకొస్తాయి. కానీ మహారాష్ట్ర నాందేడ్ జిల్లా బహాదర్‌పురా గ్రామానికి చెందిన వరుడు సిద్ధేశ్వర్ పేర్కర్ తన వివాహాన్ని సమాజానికి ఉపయోగపడేలా మార్చి అందరికీ ఆదర్శంగా నిలిచారు. వివాహానికి విచ్చేసిన అతిథులకే కాకుండా, తమ గ్రామంలోని ప్రతి ఒక్కరికీ రూ. 1 లక్ష చొప్పున ప్రమాద బీమాను 'రిటర్న్ గిఫ్ట్'గా అందించి అందరినీ ఆశ్చర్యపరిచారు. గ్రామ పరిసరాల్లో తరచూ జరిగే పిడుగుపాట్లు, పాము కాట్లు, వ్యవసాయ ప్రమాదాల బారిన పడే పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో పేర్కర్ కుటుంబం ఈ నిర్ణయం తీసుకుంది. మే 20న జరిగిన వివాహ వేడుకలో భాగంగా.. గ్రామ ఓటరు జాబితా ఆధారంగా ఎలాంటి వివక్ష, అదనపు పత్రాల అవసరం లేకుండా ఊరిలోని మొత్తం 3,465 మందికి ఒక సంవత్సరం పాటు వర్తించేలా రూ.33.6 కోట్ల గ్రూప్ ప్రమాద బీమా పాలసీని చేయించారు. గ్రామపంచాయతీ ద్వారా చేసిన ఈ బృహత్తర కార్యక్రమానికి ఎంత ఖర్చయిందనే విషయాన్ని మాత్రం కుటుంబ సభ్యులు వెల్లడించలేదు. దానధర్మాల ఖర్చులను ప్రచారం చేసుకోకూడదనే ఉద్దేశంతోనే వివరాలు దాచినట్లు వారు తెలిపారు. పెళ్లిళ్ల పేరిట వృథా ఖర్చులు చేసే ఈ రోజుల్లో, ఒక గ్రామానికే రక్షణ కవచంగా నిలిచిన పేర్కర్ కుటుంబంపై దేశవ్యాప్తంగా ప్రశంసలు కురుస్తున్నాయి.

చూసి మురవాలే

షార్ట్ డ్రెస్‌లో కాజల్ అగర్వాల్ కవ్వింపులు..

ఏజ్ పెరిగినా తరగని అందం..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 30: హీరోయిన్ కాజల్ అగర్వాల్ 40 ఏళ్ళ వయసులోనూ అదే అందాన్ని మెయింటైన్ చేస్తూ సినిమాలో నటిస్తుంది. రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చందమామ తాజాగా ఇలా షార్ట్ డ్రెస్ లో ఫోటోలు పోస్ట్ చేసి వైరల్ అవుతుంది



అందాల మెరుపులతో.. మైమరిపిస్తున్న ఫరియా అబ్దుల్లా

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 30: హీరోయిన్ ఫరియా అబ్దుల్లా తాజాగా ఇలా చీరకట్టులో తన అందాలతో మెరిపిస్తుంది.

అభిమానిని పట్టించుకోకపోవడంపై పూజా హెగ్డే రియాక్షన్ ఇదే.. కామెంట్స్ వైరల్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 30:
అభిమానిని పట్టించుకోలేదంటూ సోషల్ మీడియాలో విమర్శలు రావడంతో నటి పూజా హెగ్డే స్పందించింది. కొన్ని సందర్భాల్లో హడావిడిలో అభిమానులను గమనించకపోవచ్చని, అంతేకానీ వారిని అగౌరవపరిచే ఉద్దేశం లేదని తెలిపింది. ప్రేక్షకులే తమకు జీవితాన్ని ఇచ్చారని, అభిమానులే దేవుళ్లని పేర్కొంటూ తనను తప్పుగా అర్థం చేసుకోవద్దని కోరింది.



సెక్సీ డ్రెస్సులో రుక్మిణి గ్లామర్ రచ్చ..

పరువాలు చూపిస్తూ కుర్రోళ్లకు వల..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 30:
రెడ్ డ్రెస్సులో రుక్మిణి వసంత్ తన గ్లామర్‌తో కుర్రకారుకు పిచ్చెక్కిస్తోంది. ఇటీవల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ఫొటోల్లో ఆమె పరువాల విందు చేస్తూ, కుర్రోళ్లకు అందాల వల విసిరింది. తన హాట్ అండ్ క్యూట్ లుక్స్‌తో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తూ, నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ ట్రెండీ పిక్స్ ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

దాసరి సమాధి దుస్థితిపై స్పందించిన మంచు మనోజ్..

శబాష్ అన్న అంటున్న అభిమానులు

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 30: దిగ్గజ దర్శకుడు దాసరి నారాయణ వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి దుస్థితికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సమాధి చుట్టూ పిచ్చిమొక్కలు, చెత్త పేరుకు పోవడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన మంచు మనోజ సమాధి పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు సమాచారం. మనోజ్ స్పందనపై అభిమానులు "శబాష్ అన్న" అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

ఇక్కడ ఈలలు తప్ప ఒక్కరు కూడా సినిమాకు రారు..

కాలేజీలో ప్రమోషన్స్‌పై హాట్ కామెంట్స్..!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 30:
ఇయర్స్ ఇండస్ట్రీ డైలాగ్‌తో టాలీవుడ్ ఇండస్ట్రీలో కమెడియన్ కమ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా గుర్తింపు తెచ్చుకున్న పృథ్వీ రాజ్ తాజాగా జరిగిన 'రిస్క్' సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో ముఖ్య అతిథిగా

పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఈ మధ్య మూవీ ప్రమోషన్స్ జరుగుతున్న విధానం పై సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ఈ మధ్య కాలంలో ప్రతి ఒక్కరు సినిమా ప్రమోషన్స్ పేరిట ఎంతో ఖర్చు చేసి కాలేజీలకు వెళ్లి స్టూడెంట్స్ ను కలుస్తున్నారు అని.. అక్కడ గోల, ఈలలు తప్ప ఒక్కడు కూడా తరువాత సినిమాకు రాదని ఆయన అభిప్రాయపడ్డారు.దీంతో ఇప్పుడు 'రిస్క్' సినిమా తీసిన ఒక్కప్పటి సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ ను కూడా వృధాగా కాలేజీల్లో ప్రమోషన్స్ కు డబ్బు తగలెయ్యదని, దాని బదులు డిజిటల్ ప్లాట్ ఫామ్ ఉపయోగించుకుని సినిమాను విస్తృతంగా ప్రచారం చేసుకోవాలని సలహా ఇచ్చారు. దీంతో నటుడు పృథ్వీరాజ్ ప్రమోషన్స్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి.

తెలంగాణలో పెద్ది టికెట్ రేట్లు పెంపు లేనట్టే..

ప్రీమియర్స్ అయినా ఉంటాయా..?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, మే 30:
రామ్ చరణ్ పెద్ది సినిమా జూన్ 4న రిలీజ్ కానుంది. ఇలాంటి భారీ బడ్జెట్ సినిమాలకు, స్టార్ హీరో సినిమాలకు టికెట్ రేట్లు పెంచడం సాధారణం అయిపొయింది. మూవీ యూనిట్స్ ప్రభుత్వాల దగ్గరకు వెళ్లి అడగడంతో టికెట్ రేట్లను పెంచుతున్నారు. ఇప్పటికే పెద్ది సినిమాకు ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ రేట్లను పెంచుతూ పర్మిషన్ ఇచ్చారు. అయితే తెలంగాణలో మాత్రం టికెట్ రేట్ల పెంపు లేదనే తెలుస్తుంది.పుష్ప 2 ఘటన తర్వాత నుంచి తెలంగాణలో టికెట్ రేట్ల పెంపు, ప్రీమియర్ షోలు ఇబ్బందిగా మారాయి. ఒకవేళ ప్రభుత్వం పర్మిషన్స్ ఇచ్చినా కోర్టు అంగీకరించట్లేదు. దీంతో తెలంగాణలో ఈ టికెట్ రేట్ల పెంపు వ్యవహారం ఇటు సినీ పరిశ్రమకు, అటు ప్రభుత్వానికి ఓ తలనొప్పిగా మారింది.ఇప్పుడు పెద్ది సినిమాకు కూడా టికెట్ రేట్లు పెంచాలని, ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వాలని మూవీ యూనిట్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు హోమ్ సెక్రటరీకి రెండు సార్లు వినతి పత్రాన్ని అందించారు. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. దీంతో మూవీ యూనిట్ కోర్టుని ఆశ్రయించింది. పెద్ది సినిమా టికెట్ రేట్లు పెంచాలని కోర్టులో పిటిషన్ వేశారు. టికెట్ ధరల పెంపు



వ్యవహారంపై గతంలో ఇచ్చిన తీర్పులను దృష్టిలో పెట్టుకొని హైకోర్టు పెద్దిపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వకుండా జూన్ 6 కి విచారణ వేశారు. సినిమా జూన్ 4 రిలీజ్ ఉండటంతో పెద్ది టీమ్ వేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకుంది.దీంతో తెలంగాణలో పెద్ది సినిమాకు టికెట్ ధరలు పెరిగే అవకాశం లేనట్టే. కచ్చితంగా ఇది సినిమా కలెక్షన్స్ పై ఎఫెక్ట్ పడుతుంది. మరి ప్రీమియర్ షోలు అయినా పర్మిషన్ ఇస్తారో లేదో చూడాలి. అది కూడా ఇవ్వకపోతే పెద్దికి తెలంగాణలో గట్టి ఎఫెక్ట్ పడటం ఖాయం.

'ఆమె లేక నేను ఉండలేను'..పెళ్లైన మహిళతో

లవ్‌లో పడ్డ మైనర్ బాలిక.. పోలీస్ స్టేషన్‌లో హైడ్రామా!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 30: ఉత్తరాఖండ్‌లోని పిథోరాగఢ్ జిల్లాలో 28 ఏళ్ల వివాహిత మహిళ, 17 ఏళ్ల మైనర్ బాలిక మధ్య ప్రేమ వ్యవహారం కలకలం రేపింది. కుటుంబ సభ్యులు వ్యతిరేకించడంతో మనస్తాపానికి గురైన బాలిక లోయలో దూకి ఆత్మహత్యాయత్నం చేయగా స్థానికులు రక్షించారు. అనంతరం ఇరు కుటుంబాలు పోలీస్ స్టేషన్‌కు చేరుకోగా, కలిసి ఉంటామని ఇద్దరూ పట్టుబట్టారు. బాలిక మైనర్ కావడంతో పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి వన్ స్టాప్ సెంటర్‌కు తరలించారు, వివాహిత మహిళను కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసుపై పోలీసులు తదుపరి చర్యలు చేపట్టారు.

బీర్లు, బ్రీజర్లు, విస్కీ.. నాన్నకు ప్రేమతో ఏ బ్రాండ్ వదలని కొడుకు.. నెట్టింట వైరల్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, మే 30:
చనిపోయినవాళ్లను గుర్తు చేసుకుని జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం కామన్. ఇలాంటి కార్యక్రమాల్లో వాళ్లకు నచ్చినవన్నీ వండిపెడుతుంటారు. వాళ్లు తినే ఆహారం, తాగే డ్రింక్స్ అన్నింటిని సిద్ధం చేసి ఫోటో ముందు పెట్టి ఆరగించాలని దండం పెట్టుకుంటారు. హిందూ సంప్రదాయంలో ఇది అనాదిగా వస్తున్న ఆచారం. ఇలా చనిపోయినవారికి నచ్చినవన్నీ ఫోటో ముందు పెట్టిన తరవాత తిరిగి తీసుకుని కుటుంబ సభ్యులే తినేస్తారు. ఇలా చేయడం వల్ల చనిపోయినవాళ్లు తమ ద్వారా ఆ ఆహారన్ని తిన్నారని నమ్ముతారు. ఓ యువకుడు కూడా ఇలాగే తన తండ్రి 34వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించాడు. దానికి సంబంధించిన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేయగా తెగ వైరల్ అవుతోంది. దానికి కారణం అతడు తన తండ్రి ఫోటో వద్ద పెట్టిన మందుబాటిల్సే. ఈ ఘటన ఎక్కడ జరిగిందో తెలియదు కానీ ఫోటో చూస్తే తెలుగు రాష్ట్రాల్లోనే జరిగినట్టు కనిపిస్తోంది. ఇక సాధారణం గానే మద్యం తాగేవాళ్ల కోసం ఇలా పెడతారు. కానీ ఒక బాటిల్ పెట్టి దాన్నే ఒకరితరవాత ఒకరు ఫోటో ముందు ఆరగిస్తుంటారు. కానీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫోటోలో యువకుడు

ఒకటి కాదు ఏకంగా మందులోని రకాలన్నీ పెట్టేశాడు. అందు లోనూ వివిధ బ్రాండ్స్ పెట్టాడు. అందులో బీర్లు, బ్రీజర్లు, విస్కీతో పాటు వొడ్కా కూడా ఉంది. అక్కడితో ఆగకుండా తన తండ్రి సిగరెట్ కూడా కాలుస్తాడని వాటిని ఓ గ్లాస్ లో అగరొత్తుల మాదిరిగా ఫోటో ముందు పెట్టి అంటించాడు. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవ్వడంతో నెటిజన్లు తమ స్టైల్ లో కామెంట్స్ చేస్తున్నారు. నెక్స్ట్ టైమ్ మీ నాన్న వర్ధంతి కార్యక్రమానికి నన్ను పిలువు బ్రో అని ఓ నెటిజన్ కామెంట్ చేయగా.. అవి మీకు తాగాలనిపించి తెచ్చుకున్నారా లేదంటే నిజంగానే మొక్కడానికి తెచ్చుకున్నారా బ్రో అంటూ మరో నెటిజన్ కామెంట్ చేశాడు. మొత్తానికి ఈ ఫోటో మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

కొడుకు మృతిపై అనుమానం..

కన్నతల్లి కన్నీటి పోరు..

ఇయ్యాల్టి న్యూస్,వెబ్ డెస్క్, మే 30: అనకాపల్లి జిల్లాలో ఓ యువకుడి మృతి కేసు సంచలనంగా మారింది. ఎంతో ఆరోగ్యంగా ఉండి.. ఆకస్మి కంగా అనారోగ్యానికి గురై మరణించిన తన కుమారుడి మృతిపై అను మానం వ్యక్తం చేసిన తల్లి న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించడంతో, మూడు నెలల తర్వాత సమాధి నుంచి మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే, అనకాపల్లి జిల్లా దిబ్బపాలెం సెజ్ కాలనీకి చెందిన షేక్ ఖాన్ (30) అనే యువకుడు చికెన్ దుకాణంలో పనిచేస్తూ జీవనం సాగించే వాడు. ఈ ఏడాది ఫిబ్ర వరి 28న అతను ఆకస్మికంగా అనారోగ్యానికి గురై మృతి చెందాడు. షేక్ ఖాన్ గుండెపోటుతో మరణించినట్లు అతని భార్య కుటుంబ సభ్యులకు తెలియజేసింది. అనంతరం కుటుంబ సభ్యులు మృతదేహాన్ని దిబ్బపాలెం సెజ్ కాలనీలో ఖననం చేశారు. అయితే కుమారుడి మృతిని జీర్ణించుకోలేక పోయిన తల్లి సైదుబేబీకి ఈ ఘటనపై అనుమానాలు కలిగాయి. తన కుమారుడి మరణం వెనుక ఏదో జరిగి ఉండొచ్చని భావించిన ఆమె ఈ నెల 27న పోలీసులకు ఫిర్యాదు చేశారు. తల్లి ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చర్యలు ప్రారంభించారు. ఖననం చేసిన షేక్ ఖాన్ మృతదేహాన్ని సమాధి నుంచి వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వైద్య నిపుణుల సమక్షంలో మృతదేహం నుంచి అవసరమైన నమూనాలను సేకరించి ఫోరెన్సిక్ పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపించారు.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396